# టీజీ ఈసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ షురూ

## 19వరకు కొనసాగనున్న ధ్రువపత్రాల పరిశీలన

హైదరాబాద్ సిటీ, జూన్ 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఇంజనీరింగ్ ఉమ్మడి ప్రవేశపరీక్ష-2026లో ర్యాంకులు పొందిన అభ్యర్థులకు కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. తొలి రోజు 3,233 మంది అభ్యర్థులు వివిధ హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెళ్లి తమ ధ్రువపత్రాల పరిశీలన చేయించుకున్నారని సాంకేతిక విద్యా కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ ఈ నెల 19 వరకు, వెబ్ ఆప్షన్ల ఎక్సర్‌సైజ్ 21 వరకు కొనసాగుతుందన్నారు. 24వ తేదీలోగా తొలి విడత సీట్ల కేటాయింపు చేయనున్నట్లు వెల్లడించారు.